క్లుప్తంగా

సీఎం సభను జయప్రదం చేయండి



పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పుతున్న యాదగిరి

నంగునూరు(సిద్దిపేట): సిద్దిపేటలో గురువారం జరిగే సీఎం రేవంత్ రెడ్డి బహిరంగ సభను విజయవంతం చేయాలని టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి యాదగిరి పిలుపునిచ్చారు. బుధవారం నర్మెటలో పలువురు బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారి మెడలో పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీ బలోపేతానికి నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలన్నారు. లోక్‌సభకు పోటీచేసే అభ్యర్థుల గెలుపు కోసం సైనికుల్లా పని చేయాని దిశా నిర్దేశం చేశారు.

సీఎం రేవంత్ రెడ్డి రోడ్ షోను

ప్రశాంత్‌నగర్(సిద్దిపేట): సిద్దిపేటలో గురువారం జరగనున్న సీఎం రేవంత్ రెడ్డి రోడ్ షో, కార్నర్ మీటింగ్‌ను విజయవంతం చేద్దామని టీపీసీసీ సెక్రటరీ గాడిపల్లి శ్రీనివాస్ రెడ్డి పిలుపు ఇచ్చారు. బుధవారం సిద్దిపేటలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి హోదాలో మొదటిసారి జిల్లా కేంద్రానికి వస్తున్న సందర్భంగా జిల్లాలోని పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీగా తరలిరావాలన్నారు. పార్టీ మెదక్ ఎంపీ అభ్యర్థి నీలం మధుకు మద్దతుగా రేవంత్‌రెడ్డి పర్యటన ఉంటుందన్నారు.

బీజేపీని చిత్తుగా ఓడించాలి

దుబ్బాకటౌన్: కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను అనుసరిస్తూ కార్మికుల పొట్ట కొడుతోందని కాంగ్రెస్ నాయకుడు సల్కం మల్లేశం యాదవ్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ కాల్వ నరేష్ అన్నారు. బుధవారం మే డే సందర్భంగా దుబ్బాక మున్సిపల్ కార్మికులను కాంగ్రెస్ నాయకులు సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీజేపీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం ప్రజలను, కార్మికులను మోసం చేస్తోందన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో కార్మిక వ్యతిరేక బీజేపీ ప్రభుత్వాన్ని చిత్తుగా ఓడించి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు.

చిత్రలేఖన శిక్షణ శిబిరం

ప్రశాంత్‌నగర్(సిద్దిపేట): ప్రముఖ చిత్రకారుడు సహీం రుస్తుం ఆధ్వర్యంలో గురువారం నుంచి ఈనెల 12 వరకు చిత్రలేఖన శిక్షణ శిబిరం నిర్వహిస్తున్నట్లు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కేంద్రంలోని కోమటి చెరువు ఆవరణలోని సహీం రుస్తుం గ్యాలరీలో ఉదయం 9, 10 గంటల వరకు చిత్రలేఖనంలో శిక్షణ ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. ఆసక్తి ఉన్న 944145761 నంబర్‌లో సంప్రదించాలన్నారు.

రిటైర్డ్ ఉద్యోగిపై దాడి

చేర్యాల(సిద్దిపేట): రిటైర్డ్ ఉద్యోగిపై గుర్తు తెలియని వ్యక్తులు దాడి చేయడంలో తీవ్రంగా గాయపడ్డాడు. చికిత్స కోసం హన్మకొండ ఆసుపత్రికి తరలించారు. వివరాలు ఇలా ఉన్నాయి. మంగళవారం అర్ధరాత్రి పట్టణానికి చెందిన భూమయ్య ఇంటిలో నిద్రిస్తున్నాడు. గుర్తు తెలియని ఇద్దరు గొడ్డళ్లతో అతడిపై దాడి చేయగా బాధితుడు అరుస్తూ ఇంటి నుంచి బయటకు రావడంతో దుండగులు పారిపోయారు. బాధితుడిని వెంటనే జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మెరుగైన చికిత్స కోసం భూమయ్య కుమారుడు గుస్క నరేష్ పనిచేస్తున్న హన్మకొండలోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. దాడికి పాల్పడింది తన సొంత బావమరుదులేనని భూమయ్య చెప్పినట్లు సమాచారం. దాడి సమయంలో అతడి భార్య ఇంట్లోనే ఉందని స్థానికులు చెబుతున్నారు. భార్యాభర్తల మధ్య నెలకొన్న తగాదానే దాడికి కారణం కావచ్చని అనుమానం. సమాచారం తెలుసుకున్న పోలీసులు భూమయ్య చికిత్స పొందుతున్న ఆసుపత్రికి వెళ్లి వివరాలు సేకరించినట్లు తెలిసింది. దాడికి పాల్పడినట్లు అనుమానిస్తున్న వారిలో ఒకరిని పోలీసులు అదుపులోకి తీసుకోగా, మరో వ్యక్తి పరారీలో ఉన్నట్లు తెలిసింది. ఎస్ఐ దామోదర్‌ని వివరణ కోరగా ఎవరూ ఫిర్యాదు చేయలేదని, ఫిర్యాదు చేసిన వెంటనే కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తామన్నారు.

కార్మికులకు చట్టాలపై అవగాహన తప్పని సరి

దుబ్బాక రూరల్: మే డేని పురస్కరించుకొని మండలంలోని హబ్సిపూర్‌లో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో బుధవారం న్యాయ చైతన్య సదస్సు నిర్వహించారు. కార్యక్రమానికి దుబ్బాక జూనియర్ సివిల్ ఫస్ట్‌క్లాస్ జడ్జి తరణి హాజరై మాట్లాడారు. కార్మికులతో నిర్ణీత సమయంలోనే పనిచేయించాలన్నారు. పని ప్రదేశంలో మహిళా కార్మికులు వేధింపులకు గురైతే పోలీసులకు సమాచారం అందించాలన్నారు.

కాంగ్రెస్‌లో చేరిక

వర్గల్(గజ్వేల్): వర్గల్ మండల ముదిరాజ్ సంఘ అధ్యక్షుడు, బీఆర్ఎస్ నాయకుడు శ్రీరామ్ నర్సింలు బుధవారం మాజీ ఎమ్మెల్యే, డీసీసీ అధ్యక్షుడు తూంకుంట నర్సారెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. నర్సారెడ్డి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో జిల్లా యువజన కాంగ్రెస్ నాయకురాలు ఆంక్షారెడ్డి, ప్రచార కమిటీ చైర్మన్ రంగారెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సందీప్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జోరుగా మట్టి దందా



అక్కన్నపేట మర్రిచెట్టు సమీప కుంటలో మట్టిని తోడుతున్న దృశ్యం

- అనుమతులు లేకుండానే వ్యాపారం
- కుంటలు, గుట్టలను తవ్వుతున్న అక్రమార్కులు
- పట్టించుకోని అధికారులు
- చర్యలు తీసుకోవాలని డిమాండ్

అక్రమార్కులు ప్రకృతి సంపదను కొల్లగొడుతున్నారు. వాల్టా చట్టానికి తూట్లు పొడుస్తున్నారు. ప్రభుత్వ అసైన్డ్ భూములు, కుంటల్లో యథేచ్ఛగా తవ్వి మట్టిని అక్రమంగా తరలిస్తూ లక్షలు గడిస్తున్నారు. అధికారుల నిఘా వైఫల్యం కారణంగా చెరువులు. కుంటలు ఆనవాలు లేకుండా పోతున్నాయి. అనుమతుల్లేకుండా రేయింబవళ్లు ఇష్టారాజ్యంగా మట్టిని తవ్వుకెళ్తున్నా అడిగేవారే లేరు. హుస్నాబాద్, అక్కన్నపేట మండలాల్లో ఈ దందా మూడు పూలు ఆరు కాయలుగా వర్ధిల్లుతోంది.

అక్కన్నపేట(హుస్నాబాద్): నిర్మాణాలు పెరుగుతుండటంతో మట్టికి విపరీతమైన డిమాండ్ ఏర్పడింది. ట్రాక్టర్లు, టిప్పర్లతో యథేచ్ఛగా తరలిస్తున్నారు. తమను ఎవరూ ఏమీ చేయలేరు అన్న ధీమాతో అక్రమాలకు పాల్పడుతున్నారు. డిమాండ్‌ను బట్టి ఒక్కోచోట ఒక్కోధరతో అమ్ముకుంటూ జేబులు నింపుకుంటున్నారు. అక్కన్నపేట మండలంలో ట్రాక్టర్ మట్టి రూ.700 నుంచి రూ.వెయ్యి వరకు విక్రయిస్తున్నారు. అక్కన్నపేట తహసీల్దార్ కార్యాలయ సమీపం, అదేవిధంగా మర్రిచెట్టు పక్కన ఉన్న కుంట నుంచి మట్టిని తవ్వుతున్నారు. అయితే ఈ కుంట నుంచి మట్టి తరలింపుపై ముదిరాజ్ సంఘం నాయకులు ఇరిగేషన్ శాఖ అధికారులకు ఫిర్యాదు చేశారు. దీంతో మట్టి తరలింపు ఆగిపోయింది. అలాగే కట్కూర్, రేగొండ, కుందనవానిపల్లి, ముంపు గుడాటిపల్లి గౌరవెల్లి ప్రాజెక్టులో జోరుగా మట్టి దందా సాగుతోంది. ఇటీవల రేగొండ గ్రామ శివారులో నాలుగు టిప్పర్లలో మట్టిని తరలిస్తుండగా పోలీసులు పట్టుకున్నారు. దీంతో పోలీసులు రూ.20 వేల జరిమానా విధించారు.

◆ **రేయింబవళ్లు తరలింపు**

గ్రామాల్లోని చెరువులు, కుంటలు, అసైన్డ్ భూముల్లో అక్రమార్కులు రేయింబవళ్లు ట్రాక్టర్లు, టిప్పర్లలో మట్టిని తరలిస్తున్నారు. ఇంత జరుగుతున్నా అధికారులు చూసీ చూడనట్లుగా వ్యవహరించడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

◆ **అనుమతులు ఇలా..**

మట్టి అవసరమైన వారు ముందుగా రెవెన్యూ, మైనింగ్ శాఖలకు దరఖాస్తులు చేసుకుంటే ఆయా శాఖల సిబ్బంది స్థలాన్ని పరిశీలించి అనుమతి ఇస్తారు. ఒకవేళ అనుమతి తీసుకున్న దానికంటే ఎక్కువగా మట్టి తరలిస్తే లోకాయుక్తలో ఫిర్యాదు చేస్తే వ్యాపారికి జరిమానా విధిస్తారు. ప్రస్తుతం మట్టి తరలించే వారెవరికి అనుమతులు లేవని సమాచారం.

చర్యలు తీసుకుంటాం



మట్టిని ఇతర ప్రాంతాలకు రవాణా చేయాలంటే రెవెన్యూ, మైనింగ్ శాఖల నుంచి అనుమతులు తీసుకోవాలి. అక్రమంగా మట్టిని తరలించే వాహనాలను గుర్తించి చట్టపరంగా చర్యలు తీసుకుంటాం. మైనింగ్ శాఖ అనుమతినిచ్చినా రెవెన్యూ శాఖ అధికారులకు సమాచారం ఇవ్వకుండా తరలించడానికి వీలులేదు. ఇటీవల నాలుగు టిప్పర్లలో మట్టిని తరలిస్తున్న వ్యక్తికి రూ.20 వేల జరిమానా విధించాం. మట్టి రవాణా కాకుండా ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశాం.

– ఇంజమూరి సంజీవ్, తహసీల్దార్, అక్కన్నపేట మండలం

తాగునీటి సమస్య రావొద్దు

మండల సమావేశంలో ఎంపీపీ కృష్ణారెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ కృష్ణారెడ్డి

మద్దూరు(హుస్నాబాద్): ఎండల తీవ్రత పెరుగుతున్నందున గ్రామాల్లో తాగునీటి సమస్య తలెత్తకుండా అధికారులు చర్యలు చేపట్టాలన ఎంపీపీ బద్దిపడిగె కృష్ణారెడ్డి అన్నారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ అధ్యక్షతన మండల సర్వసభ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా శాఖల అధికారులు తమ ప్రగతి నివేదికలను వివరించారు. ఇప్పటి వరకు మండలంలో రూ.13 వేల కోట్ల రైతుబంధు డబ్బులు వచ్చాయని, ఇంకా రూ.5 కోట్లు రావాల్సి ఉందని వ్యవసాయ అధికారి రామకృష్ణ తెలిపారు. నూతన ఆర్థిక సంవత్సరంలో ఉపాధి హామీ పనులు ప్రారంభించామని, రైతులు ప్రతిపాదించిన పనులను చేస్తున్నామని ఈసీ పర్శరాములు సభలో వెల్లడించారు. లద్నూరు కెనాల్‌లోఉన్న చెత్తను కూడా తొలగించాలని పలువురు ప్రజాప్రతినిధులు సభ దృష్టికి తీసుకురాగా, ఉపాధి హామీ కూలీలతో తొలగిస్తామని ఈసీ బదులిచ్చారు. ఉమ్మడి కొండాపూర్ గ్రామంలోని చర్చితండా, మల్లన్న తండా, దుబ్బ తండాల్లో మిషన్ భగీరథ నీరు సరఫరా కాక ప్రజలు ఇబ్బందులు పడ్తుతున్నారని ఎంపీటీసీ నముకు ఆగ్రహం వ్యక్తం చేశారు. తాగునీటి సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టామని, శిథిలావ్యవస్థలో ఉన్న వాటర్ ట్యాంక్‌లకు మరమ్మతులు చేస్తున్నట్లు మిషన్ భగీరథ అధికారులు తెలిపారు. అధికారుల మధ్య సమన్వయ లేక అభివృద్ధి పనులు జరగడంలేదని ప్రజాప్రతినిధులు సభలో ప్రస్తావించారు. ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేసి పనులు జరిగేలా చూడాలని ఎంపీపీ, ఎంపీడీవోకు సూచించారు. విద్యుత్ సమస్యలు పరిష్కరించమని కోరితే డబ్బులు ఇస్తేనే పనిచేస్తామని చెబుతున్నారని లద్నూరు ఎంపీటీసీ గుజ్జుక సమ్మయ్య సభ దృష్టికి తీసుక రాగా అలాంటి వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని ఎంపీపీ ఆదేశించారు. గ్రామాల అభివృద్ధికి అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఎంపీపీ సూచించారు. సమావేశంలో జెడ్పీటీసీ గిరి కొండల్‌రెడ్డి, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

మోదీ నాయకత్వంతోనే దేశాభివృద్ధి

మెదక్ బీజేపీ ఎంపీ అభ్యర్థి రఘునందన్ రావు



రఘునందన్‌రావును సన్మానిస్తున్న వాకింగ్ అసోసియేషన్ సభ్యులు

ప్రశాంత్‌నగర్(సిద్దిపేట): మోదీ నాయకత్వంతోనే దేశం అభివృద్ధి చెందుతుందని బీజేపీ మెదక్ ఎంపీ అభ్యర్థి రఘునందన్‌రావు అన్నారు. బుధవారం వాకింగ్ అసోసియేషన్ సభ్యులు బీజేపీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంట్ ఎన్నికలు దేశ భవిష్యత్‌ను నిర్ణయిస్తాయన్నారు. ఓటు వేసే ముందు ఎవరికి ఓటు వేస్తే దేశం బాగుపడుతుందని ఆలోచించాలన్నారు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ ఆచరణకు సాధ్యం కాని హామీలు ఇచ్చిందని, వాటిని అమలు చేయడంలో విఫలమైందన్నారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు గంగాడి మోహన్ రెడ్డి, విభీషణ రెడ్డి, సంతోష్, మార్కం డేయులు, రాజు తదితరులు పాల్గొన్నారు.

సిద్దిపేటరూరల్: టీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలకి ప్రజలు ఓటువేస్తే ప్రయోజనం ఉండదని బీజేపీ మెదక్ అభ్యర్థి రఘునందన్ రావు అన్నారు. బుధవారం నారాయణరావుపేట మండల కేంద్రంలో నిర్వహించిన రోడ్ షోలో మాట్లాడారు. నారాయణరావుపేట పేరుకే మండలంగా ఏర్పడిందని ఇప్పటి వరకు ప్రభుత్వ కార్యాలయాలు ఏర్పాటు చేసిన దాఖలాలు లేవన్నారు. ఎన్నికల సమయంలో గొడవ చేస్తే తప్ప మండలంగా ప్రకటించలేదని విమర్శించారు. రోడ్ షోలో పార్టీ జిల్లా అధ్యక్షుడు గంగాడి మోహన్ రెడ్డి, మండల అధ్యక్షుడు పొన్నాల బాబు, జిల్లా అధికార ప్రతినిధి రమేష్ గౌడ్, నియోజకవర్గ ఇన్‌చార్జి ఉపేందర్, రూరల్ మండల అధ్యక్షుడు సురేష్, గౌస్ పాల్గొన్నారు.

క్యూఆర్ కోడ్ స్కాన్‌తో వైద్యసేవలు

సూపరింటెండెంట్ హేమరాజ్‌సింగ్



క్యూఆర్ కోడ్ స్కానర్‌ను ప్రారంభిస్తున్న డాక్టర్ హేమరాజ్‌సింగ్

దుబ్బాక: ఆసుపత్రిలో రోగులకు వైద్యసేవల్లో ఇబ్బందులు కలుగకుండా అన్ని వసతులు అందుబాటులోకి తెస్తున్నట్లు దుబ్బాక ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ హేమరాజ్‌సింగ్ అన్నారు. బుధవారం ఆసుపత్రిలో క్యూ ఆర్ కోడ్ ఆధారిత స్కానర్‌ను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆసుపత్రికి వచ్చే రోగులకు వైద్యసేవల్లో నిరీక్షణ సమయాన్ని తగ్గించేందుకు క్యూ ఆర్ కోడ్ స్కానర్ ఉపయోగపడుతుందన్నారు. ఆయుష్మాన్ భారత్ హెల్త్ ఖాతా నంబర్‌తో పాటు హెల్త్ రికార్డులను లింక్ చేయడానికి స్కానర్ ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో ఎఫ్ఎంఎస్ సపోర్ట్ ఇంజినీర్ నరేష్‌గౌడ్, వైద్య సిబ్బంది నరేష్, శ్రీనివాస్, శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

డీఎస్పీ ఎన్నికల ప్రచార సభను జయప్రదం చేయండి

సిద్దిపేటకమాన్: మెదక్ లోక్‌సభ నియోజకవర్గ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఈనెల 8వ తేదీన సిద్దిపేటలో నిర్వహించనున్న ధర్మ సమాజ్ పార్టీ ఎన్నికల ప్రచార సభను జయప్రదం చేయాలని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కర్రోళ్ల రవిబాబు కోరారు. సిద్దిపేట ప్రెస్‌క్లబ్‌లో బుధవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సిద్దిపేటలో జరిగే ఎన్నికల ప్రచార సభకు పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు విశారదన్ మహరాజ్ హాజరు కానున్నట్లు తెలిపారు. ఈనెల 8వ తేదీన జరగనున్న ఎన్నికల ప్రచార సభ పోస్టర్‌ను ఆవిష్కరించారు.

బీఆర్ఎస్ నాయకుల ప్రచారం



హుస్నాబాద్ 15వ వార్డులో ఇంటింటి ప్రచారం చేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజిత

హుస్నాబాద్: కరీంనగర్ బీఆర్ఎస్ ఎంపీ బొయినపల్లి వినోద్‌కుమార్‌ను గెలిపించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజిత ఆధ్వర్యంలో బుధవారం 15వ వార్డులో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు మద్దతుగా దేశంలోని అన్ని రాజకీయ పార్టీలను ఒప్పించడంలో వినోద్‌కుమార్ కీలక పాత్ర పోషించారన్నారు. ఎల్కతుర్తి నుంచి సిద్దిపేట వరకు జాతీయ రహదారి తెచ్చింది వినోద్‌కుమార్ అని గుర్తు చేశారు. పార్లమెంట్‌లో పలు సమస్యలపై ప్రశ్నించే వినోద్‌కుమార్‌ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ అయిలేని అనిత, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు అన్వర్, కౌన్సిలర్లు పెరుక భాగ్యరెడ్డి, బోజు రమాదేవి, వాల సుప్రజ, గోవిందు రవి, మాజీ ఎంపీపీ ఆకుల వెంకట్ పాల్గొన్నారు.

బెజ్జంకి మండల కేంద్రంలో..

బెజ్జంకి(సిద్దిపేట): బీఆర్ఎస్ కరీంనగర్ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్‌కుమార్‌కు మద్దతుగా బుధవారం ఆ పార్టీ నాయకులు ప్రచారం నిర్వహించారు. బుధవారం బెజ్జంకి మండల కేంద్రంలో ఉపాధి హామీ పనులు చేస్తున్నవారితో నాయకులు మాట్లాడారు. కారు గుర్తుకు ఓటువేసి వినోద్ కుమార్‌ను గెలిపించాలి కోరుతూ కరపత్రాలను పంపిణీ చేశారు. ప్రచారంలో సీనియర్ నాయకుడు లింగాల లక్ష్మన్, పాక్స్ వైస్ చైర్మన్ రమేష్ పాల్గొన్నారు.

వెంకట్రామిరెడ్డికి మద్దతుగా ..

మిరుదొడ్డి(దుబ్బాక): బీఆర్ఎస్ మెదక్ ఎంపీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డికి మద్దతుగా మండల పరిధిలోని కొండాపూర్‌లో బీఆర్ఎస్ నాయకులు బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటు వేసి వెంకట్రామిరెడ్డిని గెలిపించాలని ఓటర్లు, రైతులను అభ్యర్థించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ పోలీస్ రాజులు, మాజీ సర్పంచ్ రాములు, మాజీ ఏఎంసీ చైర్మన్ నంట బాపురెడ్డి, సర్పంచుల ఫోరం మండల మాజీ అధ్యక్షుడు తుమ్మల బాలరాజు పాల్గొన్నారు.

పార్లమెంట్‌లో ప్రశ్నించే గళమవుతాడని..

మర్కూక్(గజ్వేల్): లోక్‌సభ ఎన్నికల్లో మెదక్ ఎంపీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డిని గెలిపిస్తే పార్లమెంట్‌లో ప్రశ్నించే గళమవుతాడని జెడ్పీటీసీ మంగమ్మ రాంచంద్రం, ఎంపీపీ పాండుగౌడ్, బీఆర్ఎస్ బీసీ సెల్ అధ్యక్షుడు మ్యాకల కనకయ్య పేర్కొన్నారు. బుధవారం మండలంలోని ఎర్రవల్లి గ్రామంలో ఇంటింటి ప్రచార కార్యక్రమం నిర్వహించారు. బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డికి ఓటువేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. అనంతరం ఉపాధి హామీ కూలీల వద్దకు వెళ్లి బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేయాలని కోరారు. ప్రచారంలో నాచారం ఆలయ ట్రస్ట్ మాజీ చైర్మన్ హన్మంతరావు, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు



ఎర్రవల్లిలో బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేయాలని ఉపాధి హామీ కూలీలను కోరుతున్న నాయకులు

ఘనంగా మేడే వేడుకలు

కార్మిక సంఘాలు, వివిధ రాజకీయ పార్టీలు, మున్సిపల్ కార్మికులు, తోపుడు బండ్ల సంఘం, హమాలీ కార్మిక సంఘం, షాపు వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మే డే ఉత్సవాలను బుధవారం ఘనంగా నిర్వహించారు. నాయకులు కార్మిక జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. కార్మికులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేబర్ చట్టాల ప్రకారం నెలకు రూ.26 నుంచి రూ.30 వేల వరకు చెల్లించాలన్నారు. అసంఘటిత రంగాల కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు.



సిద్దిపేటలో కార్మిక జెండాను ఆవిష్కరిస్తున్న నాయకులు



హుస్నాబాద్ మున్సిపల్ కార్యాలయం ఎదుట కార్మిక జెండాను ఆవిష్కరిస్తున్న కార్మికులు



దుబ్బాకలో కార్మిక జెండాను ఆవిష్కరిస్తున్న సీఐటీయూ నాయకులు



గజ్వేల్ కోర్టు ఆవరణలో మేడే నిర్వహిస్తున్న జడ్జి ప్రియాంక



చిన్నకోడూరులో మే డే వేడుకల్లో పాల్గొన్న బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి రాధాకృష్ణ శర్మ



కొమురవెల్లి(సిద్దిపేట): అయినాపూర్‌లో కార్మిక జెండాను ఆవిష్కరిస్తున్న సీపీఎం నాయకులు



రిమ్మనగూడలో అభివాదం చేస్తున్న మాజీ ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి

సంక్షిప్త వార్తలు

◆ **గంగమ్మ తల్లి ఆలయ వార్షికోత్సవం**

మిరుదొడ్డి(దుబ్బాక): మండల కేంద్రమైన మిరుదొడ్డిలోని గంగమ్మ తల్లి ఆలయ 17వ వార్షికోత్సవాన్ని బుధవారం వైభవంగా జరిగింది. విఘ్నేశ్వర పూజ, కలశస్థాపన, అమ్మవారికి పంచామృతాభిషేకాలు, పురుషసూక్తం, స్త్రీ సూక్త పారాయణం, అమ్మవారికి అలంకరణ, నీరాజనం, సామూహిక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

◆ **బీఆర్ఎస్ గెలుపు ఖాయం**

దుబ్బాక: బీఆర్ఎస్ మెదక్ లోక్‌సభ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి గెలుపు ఖాయమని బీఆర్ఎస్ జిల్లా నాయకుడు గన్నె భూంరెడ్డి అన్నారు. బుధవారం పార్టీ నాయకులతో కలిసి దుబ్బాక 18వ వార్డులో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కరపత్రాలు పంచుతూ బీఆర్ఎస్‌ను గెలిపించాలన్నారు.

తొగుట(దుబ్బాక): మండలంలోని వెంకట్రావుపేట గ్రామంలో బీఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రామిరెడ్డికి మద్దతుగా బుధవారం ఆ పార్టీ మండల అధ్యక్షుడు రాంరెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు.

సిద్దిపేటజోన్: బీఆర్ఎస్ మెదక్ అభ్యర్థి వెంకట్రామిరెడ్డికి మద్దతుగా బుధవారం సిద్దిపేటలో ఆ పార్టీ నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మున్సిపల్ పరిధిలోని 23, 24, 25, 26, 41 వార్డుల్లో నిర్వహించిన ఇంటింటికి ప్రచారంలో బీఆర్ఎస అభ్యర్థిని గెలిపించాలని మున్సిపల్ చైర్ పర్సన్ మంజుల, మాజీ చైర్మన్ రాజనర్స్ కోరారు. ప్రచారంలో కౌన్సిలర్లు సుందర్, యోగి, లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

◆ **ముదిరాజ్ ఓట్లు బీఆర్ఎస్‌కే**

మిరుదొడ్డి(దుబ్బాక): జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ముదిరాజ్ ఓట్లు బీఆర్ఎస్‌కేనని మిరుదొడ్డి ఎంపీటీసీ–1 సుతారి నర్సింహులు, బీఆర్ఎస్ జిల్లా నాయకుడు సూకూరి లింగం తెలిపారు. బుధవారం మిరుదొడ్డిలో వారు మాట్లాడుతూ బీఆర్ఎస్ అభ్యర్థి గెలుపు ఖాయమన్నారు.

◆ **అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదు**

దుబ్బాకటౌన్: బీజేపీ ఎంపీ అభ్యర్థి రఘునందన్‌రావుపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదని ఆ పార్టీ దౌల్తాబాద్ మండల అధ్యక్షుడు భూపాల్ రెడ్డి హెచ్చరించారు. బుధవారం దౌల్తాబాద్‌లో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. ఎమ్మెల్యే హరీశ్‌రావు, బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి రఘునందన్‌రావుపై అనుచిత వ్యాఖ్యలు చేయడం దారుణమన్నారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో రాష్ట్రానికి చేసిందేమి లేదని ఆరోపించారు. సమావేశంలో జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షుడు నరసింహ రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

◆ **జోరందుకున్న ప్రచారం**

కోహెడ(హుస్నాబాద్): కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి వెలిచాల రాజేందర్‌రావు సతీమణి రేఖ కోహెడలో బుధవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కరీంనగర్ ఎంపీగా పోటీచేస్తున్న తన భర్త రాజేందర్‌రావును అధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

◆ **పోగొట్టుకున్న మొబైల్ ఫోన్లు అందజేత**

హుస్నాబాద్: మొబైల్ ఫోన్లు పోగొట్టుకున్న ఇద్దరికి వారి ఫోన్లను బుధవారం హుస్నాబాద్ ఎస్ఐ తోట మహేష్ అందజేశారు. ఆయన తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. అక్కన్నపేట మండలం రామవరం గ్రామానికి చెందిన లకావత్ మోహన్, హుస్నాబాద్ పట్టణం ఆరపల్లెకు చెందిన దొంతరవేని సతీష్ తమఫోన్లు పోగొట్టుకున్నారు. వెంటనే పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. సెంట్రల్ ఎక్విప్‌మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్ పోర్టల్ (సీఈఐఆర్) ద్వారా ఫోన్లు దొరికిన వారి నుంచి స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ తెలిపారు.

◆ **విద్యార్థులకు సన్మానం**

ప్రశాంత్‌నగర్(సిద్దిపేట): విద్యార్థులు చిన్నతనం నుంచే మంచి లక్ష్యాలను నిర్దేశించుకుని వాటిని సాధించాలని సిద్దిపేట పట్టణ మున్సిపల్ కౌన్సిలర్ రియాజ్ అన్నారు. పదో తరగతి పరీక్షల్లో రాణించిన 30 విద్యార్థులను బుధవారం జిల్లా కేంద్రంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు సమయాన్ని వృథా చేయకుండా శ్రద్ధగా చదవాలన్నారు.

◆ **బీజేపీ శ్రేణుల ప్రచారం**

ప్రశాంత్‌నగర్(సిద్దిపేట): మెదక్ పార్లమెంట్ నియోజకవర్గంలో బీజేపీ అభ్యర్థి రఘునందన్‌రావు విజయం ఖాయమని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు తొడుపునూరి వెంకటేశం అన్నారు. బుధవారం సిద్దిపేటలో రఘునందన్‌రావుకు మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో బీజేపీ సిద్దిపేట జిల్లా కార్యదర్శి బొమ్మగోని పద్మ, పట్టణ ప్రధాన కార్యదర్శులు కేమ్మసారం సంతోష్ కుమార్, బొడ్డు సునీల్, పిట్ల నరేష్, పట్టణ ఉపాధ్యక్షులు పుల్లయ్య గారి వెంకట్ గౌడ్, చెంది సత్యనారాయణ, గుండం లక్ష్మారెడ్డి, ఎలుక ఎల్లం, పట్టణ కార్యదర్శులు కాసనగొట్టు సంతోష్ కుమార్, గరిపల్లి సాయి బాబా, పట్టణ అధికార ప్రతినిధి మెరుగు ఎల్లం గౌడ్ తదితరులు పాల్గొన్నారు.